# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :333 (కాంప్లిమెంటరీ కాపీ) మంగళవారం 13 ఆగస్టు 2024 పేజీలు : 12

Digital Edition


# వేణుస్వామిపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు...

ప్రజా గొంతుక డెస్క్



హైదరాబాద్: సోషల్ మీడియాలో సినీ ప్రముఖులపై వ్యాఖ్యలు చేస్తూ ప్రఖ్యాతి పొందిన వేణుస్వామి ఈ మధ్య జరిగిన అక్కినేని నాగ చైతన్య, శోభిత ధూళిపాళల నిశ్చితార్థం రోజున వారి జాతకాలను విశ్లేషణ చేస్తూ చేసిన వీడియో పెనుధుమారం లేపింది. వేణుస్వామిపై చర్యలు తీసుకోవాలని తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్, తెలుగు ఫిల్మ్ డిజిటల్ మీడియా అసోసియేషన్‌లు సోమవారం ఎంజీ రోడుల్డో బుద్ధభవన్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాలయంలో చైర్ పర్సన్ నేరెళ్ల శారదకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గతంలో సినిమా రిలీజ్‌లపై, రాజకీయ ఫలితాలపై ఇలాంటి వ్యాఖ్యలే చేసి అబాసు పాలైనా బుద్ధి రాలేదని, అసలు వ్యక్తిగత విషయాలు నలుగురిలో మాట్లాడకూడదు అనే జ్ఞానం కూడా లేని వేణుస్వామి వాళ్లు ఎప్పుడు విడిపోతారో కూడా చెప్పేసాడని అన్నారు. ఈ విషయంపై స్పందించిన నేరెళ్ల శారద వేణుస్వామిని పిలిలించి వివరణ అడుగుతామని, ఆయనపై, టెలికాస్ట్ చేసిన యూ ట్యాబ్ చానల్స్‌పైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి వై.జె.రాంబాబు, కోశాధికారి సురేంద్ర కుమార్ నాయుడు, ప్రసాదం రఘు, లక్ష్మి, తెలుగు ఫిల్మ్ డిజిటల్ మీడియా అసోసియేషన్ అధ్యక్షురాలు వనం ప్రేమమాలిని, కార్యదర్శి వేదుల మూర్తి, సభ్యులు సువర్ణ, తేజస్విని, భాగ్య లక్ష్మి, కుమార్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు వనజ పాల్గొన్నారు

# గురుకుల విద్యార్థినికి అండగా సీఎం రేవంత్ రెడ్డి

## ప్రభుత్వ ఖర్చుతో నిమ్స్ లో వైద్యం

ప్రజా గొంతుక డెస్క్



హైదరాబాద్: గురుకుల పాఠశాల భవనంపై నుంచి కిందపడి తీవ్రగాయాలపాలైన విద్యార్థిని కొయ్యడ కార్తీకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. ప్రభుత్వ ఖర్చుతో వైద్యం అందించాలని ఆయన సీఎం కార్యాలయ అధికారులను ఆదేశించారు. సీఎం సూచన మేరకు హైదరాబాద్ నిమ్స్ లో కార్తీకకు వైద్యులు ఆపరేషన్ నిర్వహించారు. ప్రస్తుతం ఆ విద్యార్థిని కోలుకుంటోంది.

ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కార్తీక ఈ నెల 9న ప్రమాదవశాత్తు స్కూల్ మూడో అంతస్తు నుంచి కిందపడిపోయింది. దీంతో నడుము భాగంలో తీవ్రగాయాలయ్యాయి. గురుకుల అధికారులు విద్యార్థినిని తొలుత వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి కి, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్ కు తరలించారు. నిమ్స్ న్యూరో సర్జన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుమల్ బృందం మంగళవారం నాడు కార్తీకకు ఆపరేషన్ నిర్వహించింది. ప్రస్తుతం ఐసీయులో విద్యార్థిని కోలుకుంటున్నట్లు డాక్టర్లు తెలిపారు. కార్తీక కు కావాల్సిన వైద్యం ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరించనున్నది. ముఖ్యమంత్రి కార్యాలయం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు నిమ్స్ డైరెక్టర్ బీరప్ప తో మాట్లాడి కార్తీక కోలుకునేంత వరకు వైద్యం అందించాలని సూచించారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా కార్తీక ఆరోగ్య పరిస్థితిపైన ఎప్పటికప్పుడు నిమ్స్ డాక్టర్లను అడిగి తెలుసుకుంటున్నారు.

# ఏసీబీకి చిక్కిన రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్

ప్రజా గొంతుక డెస్క్



రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) భూపాల్ రెడ్డి ఏసీబీకి చిక్కారు. ఆయనతో పాటు కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ మదన్మోహన్రెడ్డి కూడా పట్టుబడ్డారు.రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) భూపాల్రెడ్డి ఏసీబీకి చిక్కారు. ఆయనతో పాటు కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ మదన్మోహన్రెడ్డి కూడా పట్టుబడ్డారు. ధరణి పోర్టల్లో నిషేధిత జాబితా నుంచి భూమి తొలగింపునకు జాయింట్ కలెక్టర్ రూ.8 లక్షల లంచం డిమాండ్ చేశారు. డబ్బును సీనియర్ అసిస్టెంట్ ద్వారా జేసీ తీసుకున్నారు. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు దాడి చేసి జేసీ, సీనియర్ అసిస్టెంట్ను పట్టుకున్నారు. మరోవైపు నాగోల్లోని జేసీ భూపాల్ రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారుల సోదాలు చేపట్టారు. ఇంటిలో రూ.16లక్షల నగదు, కీలకపత్రాలను స్వాధీనం చేసుకున్నారు

# బస్సు డ్రైవర్ ను సన్మానించిన ఎండీ..

ప్రజా గొంతుక డెస్క్

బస్సులో ప్రయాణిస్తున్న సంతోష్ అనే వ్యక్తికి ఒక్కసారిగా ఫిట్స్ వచ్చింది. దీంతో తోటి ప్రయాణికులంతా ఒక్కసారిగా ఆందోళన చెందారు. ఈ విషయాన్ని బస్సు డ్రైవర్ బి. వెంకన్నకు తెలియజేశారు. వెంటనే బస్సును పక్కకు ఆపిన వెంకన్న ఫిట్స్ వచ్చిన వ్యక్తిని పరిశీలించారు. సంతోష్ ఆరోగ్య పరిస్థితి విషమిస్తుందని గమనించిన వెంకన్న క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెంటనే బస్సు ఆన్ చేశాడు.మరో తోటి ప్రయాణికుడు శ్రీనివాస్ సహకారంతో బస్సును హుటాహుటిన బీబీ నగర్ లోని ఎయిమ్స్ ఆస్పత్రికి తీసుళ్లాడు. వెంటనే సంతోష్ను ఆసుపత్రిలో చేర్పించారు. సకాలంలో ఆసుపత్రికి తీసుకురావడంతో సంతోష్కు ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. సమయస్ఫూర్తితో స్పందించి.. సకాలంలో ప్రయాణికుడిని ఆస్పత్రికి తీసుకెళ్లిన ఆర్టీసీ డ్రైవర్ బి.వెంకన్నను హైదరాబాద్ బస్ భవన్లో మంగళవారం టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి ఆయనను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ సన్మానించారు.



# రుణమాఫీ కాని వారి కోసం నెల రోజుల పాటు స్పెషల్ డ్రైవ్

ప్రజా గొంతుక డెస్క్



అర్హులై ఉండి, సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని వారి కోసం నెల రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారందరి రుణాలను మాఫీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారందరికీ తెల్ల రేషన్కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. రుణమాఫీ, రైతుభరోసా తదితరాలపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన విమర్శలను ఆయన ఖండించారు. "హరీశ్రరావు ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు సాంకేతిక కారణాలు చూపి 3 లక్షల మంది రైతులకు పంట రుణాలు మాఫీ చేయలేదు. మీ ప్రభుత్వ హయాంలో పంటల బీమా లేక. పరిహారం అందక చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇప్పుడు పెట్టిన కాల్సెంటర్లు అప్పుడు పెడితే రైతులకు మేలు జరిగేది. అప్పుడేమో కలెక్షన్ సెంటర్లు పెట్టారు. మీ ప్రభుత్వంలో ఆర్టీసీ బస్సులను ఆర్డర్ చేస్తే ఇప్పుడు మేము రిబ్బన్ కట్ చేస్తున్నామా? అదే నిజమైతే ఆ క్రెడిట్ మీకే ఇస్తాం. మీ హయాంలో ఒక్క బస్సునైనా కొనుగోలు చేశారా? మీరు తెచ్చిన రూ.6 లక్షల కోట్ల అప్పులకు వడ్డీ ఎవరు చెల్లిస్తున్నారు? అది కూడా మీరే చెల్లించండి. ఆ క్రెడిట్ కూడా మీరే తీసుకోండి" హరీశ్ రావుపై పొన్నం మండిపడ్డారు.

# గ్రీవెన్స్ డే" లో జిల్లా ఎస్పీకి తమ సమస్యలను తెలుపుకున్న భాదితులు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు.ఈ రోజు ఇట్టి కార్యక్రమంలో మొత్తం 07 గురు భాదితులు ఎస్పీ ని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుపుకున్నారు.ఇందులో నలుగురు భాధితులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో తమ ఫిర్యాదుల మేరకు నమోదైన కేసులలో జాప్యం జరగకుండా విచారణ జరిపించి తమకు న్యాయం చేకూర్చాలని కోరుతూ కేసుల వివరాలను ఎస్పీ కి తెలియజేసారు.ఒక భాధితురాలు తనను,తన పిల్లలను గత మూడు సంవత్సరాలుగా తన భర్త పట్టించుకోవడం లేదని,తమకు న్యాయం చేయాలని కోరారు.మరో ఇద్దరు భాధితులు ఇటీవల తమ ఇండ్లలో జరిగిన దొంగతనం కేసుల విషయమై దొంగలను పట్టుకుని పోగొట్టుకున్న తమ సొత్తును తమకు అందేవిధంగా చేసి తమకు న్యాయం చేకూర్చాలని కోరారు.ఈ ఏడుగురు బాధితులు విషయంలో వెంటనే విచారణ చేపట్టి భాధితులకు న్యాయం చేకూర్చాలని సంభంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లోని ఆదర్శ నగర్ కాలనీలోని ఇంటిలో మరియు జగదీశ్ కాలనీ లో మరియొక ఇంటిలో తాళం పగలగొట్టి దొంగతనమునకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులులో మొదటి వ్యక్తి మాలోత్ విక్రమ్,తండ్రి.శంకర్ రాజీవ్ నగర్ కాలనీ కి చెందిన వ్యక్తి మరియొక వ్యక్తి వేములవాడ జీవన్ ప్రకాష్, తండ్రి .ప్రసాద్ రావు సుందరయ్య నగర్ కాలనీ, భద్రాచలం నకు చెందిన ఇద్దరు కలిసి తాళం వేసివున్న ఇళ్లను ఎంచుకొని రాత్రి సమయం దొంగతనం చేసి వాటిని అమ్ముకొని వచ్చిన డబ్బులు తో జల్సాలు చేస్తున్న వారిని పట్టుకొని వారి దగ్గర నుండి సుమారుగా ఎనిమిది తులాలు బంగారం, ఇరవై తులాల వెండి మరియు ఒక సెల్ ఫోన్ ను వారి వద్ద నుండి స్వాదినాపరుచుకోవటం అయినది దీనిలో మొదటి వ్యక్తి అయినా మాలోత్ విక్రమ్ పైన గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటుగా మహబూబాబాద్ జిల్లా లోను పలు దొంగతన కేసులు నమోదు అయినాయి ఇద్దరు దొంగలును పట్టుకోవడంలో తనతో పాటుగా సహాయపడిన తోటి సిబ్బంది ని భద్రాచలం ఎస్ హెచ్ ఓ సంజీవ రావు అభినందించి ఆ ఇద్దరు ముద్దాయిలును అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపారు.

# మా వాటా మాకే కావాలి



జూలూరి గౌరీ శంకర్ వలిగొండ ఆగస్టు 13 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని రెడ్ల రేపాక గ్రామంలో మంగళవారం ప్రముఖ రచయిత కవి మాజీ బీసీ కమిషన్ సభ్యులు జూలూరి గౌరీ శంకర్ తాటి వనములో మా వాటా మాకు.కావాలి అనే పుస్తకమును ఆవిష్కరించారు చట్టసభల్లో బీసీల వాటా రిజర్వేషన్లపై పోరు పై గీత పనివారల సంఘం అధ్యక్షులు మార్క సత్యనారాయణ గౌడ్. దంతూరి రఘునాథన్ గౌడ్. జువ్వగాని బిక్షపతి. జువ్వగాని. సుమన్. జువ్వగాని. శ్రీనివాస్. బంధారపు సత్యనారాయణ. దంతూరి శంకర్. బంధారపు కుమార్. బద్దం రవిశంకర్. కొండం అశ్విని గౌడ్. బంధారపు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పిల్లలు ఉన్నారు కానీ చదువు చెప్పే పంతులు లేడు వచ్చిన కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలోని తుక్కాపురం గ్రామంలో చదువు చెప్పే పంతులు లేకుండా ఎనిమిది రోజుల నుండి పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇక్కడ పాఠాలు చెప్పే టీచర్ మరో ఊరికి ప్రమోషన్ పై వెళ్లడంతో పిల్లలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు గత శుక్రవారం వచ్చిన కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు ప్రస్తుతం సర్వేపల్లి టీచర్ సంతోష ని తుక్కాపురం గ్రామానికి టీచర్ గా ఎంఈఓ శ్రీధర్ నియమించారు. దీనికి గ్రామ ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేశారు ఈరోజు తుక్కాపురం స్కూల్ ని కూరెళ్ళ హెడ్మాస్టర్ మిర్యాల దామోదర్ సందర్శించి నూతనంగా వచ్చిన టీచర్ సంతోషకు గ్రామంలో పిల్లలను అధిక సంఖ్యలో స్కూల్ కు తీసుకురావాలని తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కురెళ్ళ హెడ్మాస్టర్ దామోదర్, సి ఆర్ పి నరసయ్య, టీచర్ సంతోషం పాల్గొన్నారు

# క్యాతనపల్లి మున్సిపాలిటీలో బిజెపి బంధు విజయవంతం

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన బంద్ విజయవంతమైంది పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ ఆధ్వర్యంలో ఉదయం నుండే పలు దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేసినారు పట్టణంలోని ప్రధాన వీధుల్లో బైకులతో ర్యాలీ గా బయలుదేరి గద్దరాగడి అమ్మ గార్డెన్ ఏరియాలోని దుకాణాలను మూసి వేయించినారు అనంతరం మాట్లాడుతూ బంగ్లాదేశ్ లోని హిందువులు మైనార్టీగా ఉన్న బంగ్లాదేశ్లో అక్కడ ఉన్నటువంటి ప్రధాని హసీనా హిందువులకు రిజర్వేషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని గత పది రోజులుగా బంగ్లాదేశ్లో హింసాకాండ హిందువులపై సెలరేగాయిఅయినటువంటి హిందువుల రిజర్వేషన్లు సాకుతోకేవలం హిందువుల పైనే టార్గెట్ చేయడం జరిగింది జమాతే ఎ ఇస్లాం ఉగ్రవాద సంస్థలు హిందువులు చిన్నపిల్లల నుండి మొదలు ముసలి వారి వరకు దొరికినట్టు చంపడం జరిగింది ఆడవారి ని మానభంగాలు చేస్తూ వారి యొక్క బట్టలు విప్పేసి హింసాత్మకమైనటువంటి సంఘటనలు చేయడం జరిగింది. అంతేకాకుండా వారిని సజీవ దహనం కూడా చేయడం జరిగింది బంగ్లాదేశ్ లోని ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నటువంటి హిందువులను బెదిరించి వారితో రాజీనామా పత్రాలను దగ్గర ఉండి రాజీనామా చేయించి వారు కేరింతలతో ఆనందపడ్డారుఅంతేకాకుండా బంగ్లాదేశ్ లోని రోజుకు లక్ష మందికి అన్నదానం పెట్టినటువంటి ఇస్కాన్ దేవాలయాన్ని నిప్పు పెట్టడం జరిగింది బంగ్లాదేశ్లో ఏనోట ఏ పేరు విన్న జ్యోతి బస్సు చటర్జీ అనే మహిళ హిందువుల దగ్గర నుండి స్వచ్ఛందంగా డబ్బులు వసూలు చేస్తూ అనేక స్వచ్ఛంద సంస్థలు నడిపిస్తూ ముస్లిమ్స్ సోదరులకు లేనివారికి దానం చేసేది విద్యాదానం అన్నదానం ఇలా ఎన్నో రకాలుగా చేసిన సంఘటనలు ఉన్నాయి ఎక్కడైనా ఆమె పేరే తలుచుకునేవారు కానీ అలాంటి మహిళ ఈరోజు బంగ్లాదేశ్ సంఘటనలో చనిపోవడం జరిగింది మామూలుగా చనిపోలేదు 1000 బస్కీలు తీయుస్తూ ఇరువై మందితో మనమంగానికి గురైచేసి చివరికి సజీవ దహనాన్ని గురి చేశారు అంతేకాకుండా అక్కడ ఉన్నటువంటి వీడియోను చిత్రీకరణ చేస్తున తన సోదరుని కూడా సజీవ దానం చేసిన సంఘటనలు జరిగినాయి బంగ్లాదేశ్లో ఉన్నటువంటి మైనార్టీ హిందువులు జమాతే ఎ ఇస్లాం ఉగ్రవాద చేతిలో చనిపోవడకంటే వాళ్ళ యొక్క దెబ్బలు తినడం కంటే పారిపోవడం ఉత్తమం అనుకొని పెద్దపెద్ద భవనాల నుండి దూకుడు జరిగింది కొంతమంది ప్రాణాలు పోవడం జరిగింది కొంతమంది బతికి పారిపోవడం జరిగింది అంతేకాకుండా కొంతమంది అయితే 400 మీటర్ల లోతులో ఉన్నటువంటి బావిలో దూకి ప్రాణాలు కాపాడుకోవడం జరిగింది మరి ఇలాంటి సంఘటన జరిగినా కూడా ఏ ఒక్కరూ స్పందించలేదు ఎక్కడో మణిపూర్ లో జరిగినటువంటి చిన్న ఇస్సును సెక్యులర్ దేశమని మొరిగినటువంటి వారు మరి ఈ సంఘటనకు ఎందుకు మొరగలేదు బంగ్లాదేశ్లో జరిగినటువంటి సంఘటన ప్రతి ఒక్క హిందువు మేలుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరుముళ్ల పోశం పట్టణ ప్రధాన కార్యదర్శిలు కట్ట ఈశ్వర చారి. మాసు సత్యనారాయణ. పట్టణ ఉపాధ్యక్షులు ముద్దసాని శ్రీనివాస్. వైద్య శ్రీనివాస్. బిజెపి పట్టణ కార్యదర్శి జీడి ప్రభాకర్. బిజెపి పట్టణ కార్యదర్శి ఓరుగంటి సాయి కృష్ణ.జిల్లా కార్యవర్గ సభ్యులు జి రెడ్డి కళాధర్ రెడ్డి. బిజెపి సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్. ఠాగూర్ దన్ సింగ్.. దండు రాజేందర్.బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సంతోష్ రామ్ నాయక్. బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి బద్రి సతీష్. నాయకులు మోతుకూరు దేవేందర్ ఈదినూరి రంజిత్. అరిగేల రవీందర్. ఉర్సు నరసయ్య. దుర్గం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు





# సీజనల్ వ్యాధుల పై అవగహాన సదస్సు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం పి హెచ్ సి: ఎంపీ బంజర పరిధిలో గల ఆర్.ఎం.పి/ పి.ఎం.పి కు డా.ఎం.లక్ష్మీసాయి ఆధ్యక్షతన అవగహాన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా డి ఈ ఎం ఓ ఎండి.ఫియాజ్ ఉద్దీన్ పాల్గొని సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఇప్పుడు వర్షాకాలంలో ఎక్కువగా మలేరియా, డెంగ్యు ప్రభలే అవకాశం ఉన్నందున తమ పరిధికి లోబడి, అర్హతకు మించి వైద్యం చేయరాదు, చిన్ని, చిన్న వ్యాధులకు ప్రధమ చికిత్స చేసి వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫరల్ చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో అబార్షన్ కానీ లింగ వివక్షతలు కానీ లింగ నిర్ధారణ పరీక్షలకు పంపడం చేయకూడదని తెలిపారు.ఏదైనా క్లిష్టమైన కేసులను మీదగ్గర ఉంచుకోకుండా రిఫరల్ చేయాలని సూచించారు.ఆర్.ఎం.పి/ పి.ఎం.పి లందరూ వైద్యశాఖ అదికారులు సిబ్బందితో సమన్వయంతో అందరూ కలిసి పనిచేసుకొవాలని ఏదైనా మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ కేసులు ఉన్నట్లయితే వెంటనే వైద్యాధికారి దృష్టికి తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సోమ్లా, జీతూ, రవి, ఆర్.ఎం.పి/ పి.ఎం.పి ల మండల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొనీ పలు సూచనలు సలహాలు చేశారు

# నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

డిజిటల్ మీడియా ఛానల్ లోగో ఆవిష్కరణ
ముఖ్య అతిధి హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




సామాన్యులకు కార్పోరేట్ వైద్యసేవలు అందించడంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడుతాయని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద అన్నారు. నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ జన్మదినం పురస్కరించుకొని సూరారం కాలనీలోని కళ్యాణ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సియంఆర్ హాస్పిటల్ సౌజన్యంతో మంగళవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం తో పాటు వైద్య సేవలు పొందిన వారికి ఉచిత మందులు అందజేశారు.అనంతరం సీనియర్ జర్నలిస్టు గోగులపాటి కృష్ణమోహన్ స్థాపించిన నా టీవి డిజిటల్ చానల్ లోగోను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోగులపాటి కృష్ణమోహన్ స్థాపించిన నా ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు మరిన్ని సేవలు అందాలని ఆకాంక్షించారు. జర్నలిజంలో మూడు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న గోగులపాటి కృష్ణమోహన్ నేతృత్వంలో స్థాపించిన నాటీవీ ద్వారా ప్రజలకు మెరుగైన సమాచారం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ నాటివి కి శుభాకాంక్షలు తెలియజేశారు.కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుధీర్ మంకాల మాట్లాడుతూ నా టీవి సమాజానికి మెరుగైన సమాచారం అందిస్తూ ప్రేక్షకుల ఆదరాభిమానాలు చూరగొంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు నా ఫౌండేషన్,నా టీవీ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ సాహిత్యస్య వికాసాయ, రక్షణాయ చ సంస్కృతేఃఎ సామాజిక హితార్థాయ,నా సంస్థా వర్తతే చిరంఎఎ అనే శ్లోకం ఆధారంగా సాహిత్య వికాసం సామాజిక శ్రేయస్సు, సాంస్కృతిక పరిరక్షణ ధ్యేయంగా నా ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇక మీడియా రంగంలో తనకున్న పాతికేళ్ల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని సమస్యకు పరిష్కారానికి వారధిగా ఉండాలనే సత్ సంకల్పంతో డిజిటల్ మీడియా వేదికగా నా టీవీని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇక వైద్య ఆరోగ్య శిబిరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి గల ప్రధాన కారణం దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సేవా కేంద్రాలుగా కూడా ప్రజల్లోకి వెళ్లాలనే సంకల్పంతో రామాలయంలో ఈ వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాంచంద్రారెడ్డి, నందగోపాల్, వెంకటేష్, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారుడు రమేష్ సర్వేపల్లి గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు సుబ్రమణ్య స్వామి హరి రాఘవేంద్ర శ్రీధరాచార్యులు సురేష్ శర్మ, హనుమంతరాయ శర్మతో పాటు సియంఆర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రియాజ్, డాక్టర్ సుమ కోఆర్డినేటర్ రాజ్ నారాయణ్ ప్రభృతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.సీఐటీయూ.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//



మధ్యాహ్న భోజనం కార్మికులను రోడ్డున పడేసి,కార్మికుల పొట్ట కొట్టే కేంద్రీకృత వంట విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరు కోటేష్, సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి ఎంఈఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లకు వినతి పత్రం అందజేశారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లు లు ఇవ్వకుండా కాలయాపనం చేస్తుందని వెంటనే పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని వారు కోరారు.నిత్యవసర వస్తువుల ధరలు పెరిగినప్పటికీ పాఠశాల పిల్లలకు పెడుతున్నారని, సకాలంలో బిల్లులు లేకపోవడం వల్ల అప్పులు తీసుకొొచ్చి భారంగా నడుపుతున్నామని.. కుటుంబాలను కష్టంగా ఉంటుందని వారు వాపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలకు ముందు వచ్చిన వాగ్దానం ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల జీవన భృతి వేతనంగా ఇవ్వాలని, ఇచ్చిన మాటను ప్రభుత్వ నిలబెట్టుకోవాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కేంద్రీకృత వంట విధానం వల్ల, కాంట్రాక్టర్ల కే లబ్ది చేకూరుతుందని, దానివల్ల పౌష్టికాహారం, నాణ్యమైన ఆహారం పిల్లలకు అందదని, పాఠశాలలో వేడివేడిగా వండి పెట్టడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఇబ్బందులు ఉన్న మధ్యాహ్నం భోజన కార్మికులు నాణ్యమైన వంట పిల్లలకు పెట్టడంలో రాజీ పడలేదని అటువంటి వారిని తొలగించి సెంట్రలైజ్ కిచెన్ విధానాన్ని తీసుకువచ్చి మధ్యాహ్న భోజన కార్మికుల పొట్టగొట్టడం జరిగింది కాదని అటువంటి విధానాన్ని విరమించుకొని కార్మికులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే వీడియోలు చేయాలని వారు సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు యాదగిరి, ఒట్టి కోటి అంజమ్మ, సైదమ్మ, అండాలు, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గణేష్ గుప్తా జన్మదిన వేడుకలు..




ప్రతాపన్న యువ సైన్యం నాగరాజు ఆధ్వర్యంలో గణేష్ గుప్తాకు ఘన సన్మానం
ప్రజా గొంతుక /ఆగస్టు 13/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ గణేష్ గుప్తా జన్మదినం సందర్భంగా మంగళవారం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతాపన్న యువసేన నాయకులు నాగరాజు ఆధ్వర్యంలో షాద్నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగనమోని సత్తయ్య, సమ్మెట జైపాల్, యాదిరెడ్డి, భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, రాజు, శివ, వంశీ తదితరులు శంషాబాద్ లోని గణేష్ గుప్తా నివాసంలో ఆయనను కలుసుకుని శాలువా గజమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ముందు మరెన్నో జరుపుకోవాలని మరి నీ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాలతో యువతకు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన పోరిక బలరాం నాయక్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు డా. భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పాల్గొని లబ్ధిదారులను చెక్కులను అందజేశారు.మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన 103 మంది లబ్ధిదారులకు కోటి మూడు లక్షల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి. ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారం డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశం



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలో ఎండమూడి లేఅవుట్ కమిటీ హాల్లో 25 డివిజన్ గాజులరామారం అధ్యక్షులు సాయినాథ్ నేత అధ్యక్షతన నిర్వహించిన డివిజన్ కార్యవర్గ సమావేశం లో ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ కార్పొరేటర్ రావుల శేషగిరి రావు,అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు 128 డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్, 127 డివిజన్ అధ్యక్షులు పరిష వేణు,132 డివిజన్ అధ్యక్షులు పులి బలరాం జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మురళి,సింగారం మల్లేష్, శ్రీనివాసరావు, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్, డివిజన్ పదాధికారులు మోర్చా అధ్యక్షులు మోర్చా నాయకులు డివిజన్ పదాధికారులు మోర్చా అధ్యక్షులు మోర్చా నాయకులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హిందువులపై దాడులను తీవ్రంగా ఖండించిన

రామకోటి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు
ప్రజా గొంతుక గజ్వేల్



బాంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం నాడు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ హిందూ సంఘాల ఆధ్వర్యంలో జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ తీశారు.ఈ ర్యాలీలో పాల్గొన్న శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారు మాట్లాడుతూ ప్రపంచంలో హిందువులకు రక్షణ కరువైందన్నారు. హిందువులకు అన్ని విధాల రక్షణ కల్పించాలని డిమాడ్ చేశారు.హైదవ సోదరులు యెలగందుల రాంచంద్రం, పనిధర్ శర్మ, దూబకుంట ప్రభాకర్, గంగిశెట్టి ఉమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిదులు జర్నలిస్టుల చెవిలో పూలు పెడుతున్నారు



అర్ధనగ్నంగా జర్నలిస్టుల నిరసన
ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ టౌన్

ప్రజా ప్రతినిదులు జర్నలిస్టుల చెవిలో పూలు పెడుతున్నారనీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు విమర్శించారు. స్థానిక ఆర్డీవో ఆఫీసు ముందు దీక్షా చేస్తున్న జర్నలిస్టులు చెవిలో పూలు పెట్టుకొని, స్థానిక తాహసిల్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ గత 11రోజుల నుండి నిరసన దీక్షలు చేస్తున్న ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ లు అందరు పేద మధ్యతరగతి కి చెందిన వారేనని అన్నారు. అరకొర వసతులతో, ఇంటి రెంట్ కూడా కట్టే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వ పరంగా రావలసిన ఇండ్లస్థలల కోసమే పోరాటం చేస్తున్నామన్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోతే గల్లి నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు పట్టించుకోని వెంటనే ఇండ్ల స్థలాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# భాగ్యరధి డిగ్రీ కళాశాలలో విద్యార్థుల పోషకాహారోత్సవం



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

భాగ్యరధి డిగ్రీ కళాశాల న్యూట్రిషన్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం,పాకశాస్త్రనైపుణ్యాలను ప్రదర్శించడం, పోషకాహారం ఆరోగ్యం గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది.ఫెస్టివల్లో ఆరోగ్యకరమైన స్నాక్స్, సమతుల్య భోజనం, విద్యార్థులు తయారుచేసిన వినూత్న వంటకాలను అందించే వివిధ స్టాల్స్ ఉన్నాయి. ఈ కార్యక్రమానికి విద్యార్థులు,అధ్యాపకులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఫుడ్ ఫెస్టివల్ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ గోవింద రెడ్డి ద్వారా ప్రారంభించబడింది, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మరియు పోషకాహార అవగాహనను ప్రోత్సహించడంలో విద్యార్థుల ప్రయత్నాలను అభినందించారు.ఈవెంట్ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసింది ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు స్థిరమైన ఆహార ఎంపికలు ఆహార భద్రత మరియు నిర్వహణ వంటకాల్లో సాంస్కృతిక వైవిధ్యంసాంప్రదాయం నుండి ఆధునిక వంటకాల వరకు తయారుచేసిన విభిన్న రకాల వంటకాల్లో విద్యార్థుల సృజనాత్మకత ఉత్సాహం స్పష్టంగా కనిపించాయి.

# హెచ్ఏడబ్ల్యు యూనియన్ కు ఐయన్టియుసి యూనియన్ మద్దతు




ప్రజా గొంతుక బాలానగర్

బాలానగర్ లోని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ పరిశ్రమలో ఆగస్టు 30న జరగబోయే యూనియన్ ఎన్నికల్లో హిందుస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఏడబ్ల్యు) యూనియన్ కు ఐ. యన్.టి.యు.సి యూనియన్ మద్దతు ప్రకటించింది. సోమవారం రీజినల్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్ వేసిన ఐ.యన్.టి.యు.సి నాయకులతో సమావేశమై తమ మహాకూటమి యూనియన్ కు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. ఐ.యన్.టి.యు.సి నాయకులు తమ అధిష్టానంతో మాట్లాడి తమ కార్యవర్గసభ్యులతో చర్చించిన అనంతరం యూనియన్ ఎన్నికల పోటీ నుండి తప్పుకొని మహాకూటమి అయినా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ కు బేషరతుగా మద్దతు ప్రకటించారు. వన్ ఇండస్ట్రీ వన్ యూనియన్లో భాగంగా తాము కూడా మహాకూటమి యూనియన్స్ అయినా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్,ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్, ఇండిపెండెంట్ ఎంప్లాయిస్ యూనియన్ కి సపోర్ట్ చేస్తున్నామని నాలుగు యూనియన్స్ కలిసి హెచ్ఏడబ్ల్యు యూనియన్ బ్యానర్ పై మషాల్ గుర్తు పై ఎన్నికల్లో పోటీచేస్తున్నామని హెఛ్.ఏ.ల్ ఎంప్లాయిస్ యునియన్ (ఐ.యన్.టి.యు.సి) ప్రధానకార్యదర్శి కర్క నాగరాజు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల వేళ ఆర్ఎంపీల దందా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. దీనిని క్యాష్ చేసుకొని కొందరు ఆర్.ఎం.పి లు ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యంతో ఒప్పందాలు కుదుర్చుకొని, పేదలను దోపిడీ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆర్.ఎం.పి తో కలిసి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తే చికిత్స చిన్నదైనా భయం పెట్టి అడ్మిట్ చేయించుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.5 వేలు అయ్యే బిల్లును రూ.10 వేలు చేస్తున్నారని స్థానికులు అంటున్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరిస్థానన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ..



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను వివిధ బస్తీలు కాలనీల నుండి వచ్చిన ప్రజలు కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. ప్రజల సమస్యల విన్న మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు. జగద్గిరిగుట్ట పరిధి షిరిడి హిల్స్ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థాన కమిటీ సభ్యులు విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ను ఆహ్వానించారు.పలువురు శ్రీశైలం గౌడ్ కు పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# బీసీల పోరు ఉధృతం చేస్తాం

మా వాటా మాకే కావాలి
వలిగొండ ఆగస్టు 13 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల కేంద్రంలో మంగళవారం ప్రముఖ రచయిత కవి మాజీ బీసీ కమిషన్ సభ్యులు జూలూరి.గౌరి శంకర్ .మా వాటా మాకే కావాలి అనే పుస్తకం ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ ప్రకారంగా అమలు చేయాలని చట్టసభల్లో అవకాశాలు కల్పించాలని లేకుంటే ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తామని అన్నారు ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్. వలిగొండ మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్. బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి. గర్దాస్ నరసింహ కాసుల వెంకన్న ఎమ్మే లింగస్వామి.. ఎక్కల. దేవి శ్రీనివాస్. కొండూరు సాయి. గంజి నారాయణ హైట్ పాముల ప్రభాకర్. కిరణ్. గంజి బాల మిర్యాల శ్రీనివాస్.తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వానికి. కాంగ్రెస్ పార్టీకి.



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అండ సంగిశెట్టి క్రిస్టఫర్
యాదాద్రి భువనగిరి ఆగస్టు 13 ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అండగా ఉంటుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల సానుకూలంగా ఉన్నందున ఏ రాష్ట్ర సాధన కోసం కొట్లాడినమో. ఆ తెలంగాణ ఉద్యమకారుల. ఆశయాలను ఆశలను గుర్తిస్తామని ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అభినందనలు తెలియజేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర కీలకంగా ఉందని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కూడా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కృషి ఉన్నదని క్రిస్టఫర్ అన్నారు ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఉద్యమకారులకు అపారమైన నమ్మకం ఉన్నదని ప్రభుత్వం ఉద్యమకారులకు.ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసినట్లయితే ప్రభుత్వం మరో 20 సంవత్సరాల పాటు తిరుగులేకుండా అధికారం చలాయిస్తుందన్నారు ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పూర్తిగా అండగా ఉంటుందని ఆయన అన్నారు ఈ సమావేశంలో ఉద్యమ నాయకులు శీలం స్వామి. బత్తిని రవి. మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ గంధ మల్ల. బాలయ్య. నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య మంటి రమేష్. గంధ మల్లమ్మ.ఐటిపాముల పుష్ప.. కదిరేని స్వామి మంటి. లింగయ్య. తదితరులు పాల్గొన్నారు

# పాలనలో మార్పు లేదు




సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలల అవుతున్నా ఇంకా పాలనపై పట్టు సాధించలేదని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పేర్కొన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోనిసీపీఐ మండల కార్యదర్శి గజ్జి ఐలయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టిడిపి కాంగ్రెస్ కు చెందిన ఎమ్మెల్యేలను కెసిఆర్ తమ పార్టీలో చేర్చుకున్న మాదిరిగానే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గులాబీ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నదని విమర్శించారు. ప్రజా తీర్పును పక్కనపెట్టి ఎమ్మెల్యేల చేరికల పట్ల రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టడం సరికాదని పేర్కొన్నారు.రాష్ట్రంలో పరిపాలనలో ఎలాంటి మార్పు లేదని ఆరోపించారు. నాయకుల జెండాలు కండువాలు మారాయి తప్ప మరి ఏమి మార్పు కనిపించడం లేదని తెలిపారు. గత ప్రభుత్వ ఆర్థిక అవినీతి చర్యలపై ఎంక్వయిరీ చేయడం లేదని చెప్పారు. ప్రజలకు కావలసిన మౌలిక వసతుల పైన దృష్టి సారించడం లేదని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం పైన సరైన కసరత్తును ప్రారంభించడం లేదని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సృజన కుమార్, అశోక్, కరీంనగర్ నగర కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిపిఎం పోస్టును వెంటనే భర్తీ చేయాలి..

వలిగొండ ఆగస్టు 13 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ.మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో ఖాళీగా ఉన్న బీపీఎం పోస్టును వెంటనే భర్తీ చేయాలని కోరుతూ స్థానిక ఎంపీడీవో కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ వర్కట్ పల్లి గ్రామంలో బిపిఎం పోస్టు ఖాళీగా ఉండడం వల్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీలు గత ఆరు నెలలుగా పని చేసిన వారి కూలీ డబ్బులు వారి చేతికి అందలేని పరిస్థితులు ఏర్పడ్డాయని అదేవిధంగా అనేకమంది పెన్షన్దారులకు సకాలంలో పెన్షన్లు అందకపోవడం జరుగుతుందని వెంటనే ప్రభుత్వం అధికారులు బిపిఎం కాళీ పోస్టును భర్తీ చేసి ఉపాధి హామీ కూలీల పెన్షన్ దారుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చేగురి నరసింహ, ఉపాధి హామీ కూలీలు గుర్రం అంజయ్య, మీసాల ఇస్తారి, ఐతరాజు బుచ్చయ్య, బంగారు బొందయ్య, మీసాల పోశయ్య,కందుకూరి బుచ్చయ్య,ఐతరాజు నరసింహ,షేక్ కరీం ,మీసాల గణేష్, తదితరులు పాల్గొన్నారు

# వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

డా.యం.రాజీవ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- కోల్‌కత్తాలోని ఓ ఆసుపత్రిలో ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ దేశవ్యాప్తంగా ఆసుపత్రిలో బోధన సిబ్బంది, వైద్యులు నిరసన చేపడుతున్నారు.ఈ సందర్భంగా డా.యం.రాజీవ్ మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు వైద్యులపై వివిధ సంఘటనలు జరుగుతున్నాయని, కోల్‌కత్తాలోని ఓ ఆసుపత్రిలో విధులు ముగించుకుని రెస్ట్ రూమ్‌కు వెళ్లిన వైద్యురాలిని అత్యాచారం చేసి హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు అయన తెలిపారు. వైద్యుల రక్షణ కోసం దేశ వ్యాప్తంగా



చట్టాలను తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోల్‌కత్తాలో కూడా ఓ హౌస్ సర్జన్‌ను చావు అంచుల వరకు తీసుకెళ్లారని, వైద్యులపై రోజురోజుకు దాడులు, హత్యలు పెరుగుతున్నాయన్నారు. దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించి కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు తీసుకువచ్చి వైద్యులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, డా.రాజు, డా.నాగ,డా.రాహుల్, డా.లత, దశరథం,నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితమైన ఔషధాలు తయారు చేయాలని సూచించిన కలెక్టర్




ప్రజా గొంతుక మేడ్చల్-మల్కాజ్గిరి

మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రూ. మంగళవారం నాడు జీనం వ్యాలిలోని కెమో ఇండియా ఫార్ములేషన్ ప్రైవేట్ లిమిటెడ్,భారత్ బయోటెక్, బయోలాజికల్ ఇ లిమిటెడ్ ను సందర్శించారు.వ్యక్తిగత ఆరోగ్యం, పర్యావరణం పై ఎటువంటి ప్రతికూల ప్రభావం చూపకుండా సురక్షితమైన ఔషధాలు తయారు చేయాలని ఫార్మ సంస్థలకు సూచించినారు.ప్రామాణిక ఆపరేటింగ్ విధానంలో ఔషధాల తయారీలో క్రమబద్ధమైన పద్ధతిలో పరిశోదనలు చేస్తూ వాటి యొక్క నాణ్యత పరమైన ప్రమాణాలను పాటిస్తూన్న తీరును పరిశీలించినారు. ప్రపంచ స్థితిగతులకు అనుగుణంగా ఔషధాలు తయారి చేయడం పై పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ఔషధాలను ఉత్పత్తి చేయడంపై దృష్టి సారించాలన్నారు.ప్రపంచ నిర్దిష్ఠ ప్రమాణాల నిబందనల అనుగుణంగా ఔషధాలు తాయారు చేయలన్నారు. నూతన ఔషధాల ఆవిష్కరణ విధానములో చేయుచున్న పరిశోధనలను మరింతగా అభివృద్ధి చేయాలన్నారు. ఉత్పత్తియైన ఔషధాలను తరచుగా నాణ్యత పరమైన తనిఖీని (క్వాలిటీ కంట్రోల్ ) నిర్వహించాలన్నారు.ఔషధాల తయారీలో బాగంగా డ్రగ్స్ ను శుభ్రపరచడం, స్టెరిలైజేషన్ నాన్ స్టెరిలైజేషన్, కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భముగా తెల్పినారు.ఔషధాలలో ఉత్పత్తి కోసం వివరణాత్మకమైన పరిశోధన మరియు అభివృద్ధి కై చర్యలు చేపట్టాలని ఔషధాల నిల్వ మరియు రవాణా కోసం అంతర్జాతీయ ప్రమాణాల చర్యలు తీసుకోవడంకై నైపుణ్యాలను పెంపొందించడానికి ఉద్యోగులకు తరచుగా శిక్షణ ఇవ్వాలి. ఔషధాల నిల్వల కోసం నాణ్యత పరమైన తగు భద్రతా చర్యలు, ఊహించని ప్రమాదాల సమయంలో ఉద్యోగుల పట్ల భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఔషధాల ఉత్పత్తిని పెంచి సామాన్య ప్రజలకు వ్యయబారం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న అధికారులు ప్రశాంత్ కుమార్, జనరల్ మేనేజర్ డిఐసి, కె. చంద్ర శేఖర్ బాబు, డిప్యూటీ డైరెక్టర్, ఎం.వి.వెంకటశేఖర్, జి. సాయి కృష్ణ, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ లు,టీఎస్ఐఐసీ అధికారులు అనురాధ, జోనల్ మేనేజర్, డి వినయ్ కుమార్, ఐలా కమిషనర్ కంపెనీ ప్రతినిధులు.

# నియోజకవర్గ అభివృద్ధిపై సిపిఎం జిల్లా ప్రతినిధి బృందంతో చర్చించిన పల్లా

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:




జనగామ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా వరంగల్ నగరం నుండి జనగామ నియోజకవర్గం వరకు కూడా (కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) అర్బన్ డెవలప్మెంట్ లో భాగంగా జనగామ మండలంలోని పలు గ్రామాలను కలుపుతు కుడా రూపొందించిన రూట్ మ్యాప్ ను మరియు కూడా లో ఇంకొన్ని గ్రామాలను కలపాల్సిన ఆవశ్యకత దానివల్ల జరుగు ప్రయోజనాలను డెవలప్మెంట్ అంశాలను జనగామ పట్టణ అభివృద్ధికి సంబంధించిన అంశాలను సిపిఎం ప్రతినిధి బృందంతో ఎమ్మెల్యే పల్లా చర్చించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఏసమయంలోనైనా ప్రజా సమస్యల నియోజకవర్గ సమస్యల కోసం తనను సంప్రదించవచ్చని తన శాయశక్తుల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్ని పక్షాల భాగస్వామ్యంతో జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు,సాంబరాజు యాదగిరి,ఇర్రి అహల్య,సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి,జోగు ప్రకాష్,సుంచు విజేందర్,భూక్యా చందు నాయక్ తదితరులు ఉన్నారు.

# “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమంతో ఐక్యతను చాటాలన్న ఎమ్మెల్యే..

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మేడ్చల్ జిల్లా తపాలాధికారి జి. సంపత్ రెడ్డి “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమంపై కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ సందేశ ప్రతితో పాటు జాతీయ జెండాను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమంలో దేశ ప్రజలంతా పాల్గొని ఐక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ లాల్ సింగ్, పోస్ట్ మెన్ మారుతి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఫీజు బకాయిలు ఇవ్వాలి,

గురుకులాలు అభివృద్ధి చేయాలి

సంస్థలో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వకుంటే ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తాం

పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్

వలిగొండ ఆగస్టు 13 ప్రజా గొంతుక ప్రతినిధి



విద్యార్థి సమస్యలు గురుకులాల అభివృద్ధి వెనుకబడిన తరగతుల విద్యా వైద్య రాజకీయ అభివృద్ధి కోసం నిర్వహించిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన 7,000 కోట్ల బకాయిలను విడుదల చేసి గురుకులాలు అభివృద్ధి చేయాలి గురుకుల పాఠశాలలో పిల్లలు చచ్చిపోతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు %మీూా వీూ% మంత్రుల పిల్లలు చచ్చిపోతే ఇలానే మౌనంగా ఉంటారా అని ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కులగణన చేసి బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వకుంటే రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్నారు 60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా 12% దాటలే ఇదెక్కడి ప్రజాస్వామ్యం ఇది అటవీక న్యాయం %మీూా%లు మీరే %వీూ%లుమీరే మంత్రులు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు %వీూజ్జబాజ%లు అయితే గిట్ల ఓర్వలేరా హామీలు ఇచ్చి తప్పించుకుందామంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని చూస్తారు, బీసీలకు 42% రిజర్వేషన్స్ ఇవ్వాలి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే..కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని, అదే జరిగితే.. కాంగ్రెస్ పార్టీ రాష్టంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అవసరమైతే కులగణన విధివిధానాల కోసం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. ఏది ఏమైనా..కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు ఈ సమావేశంలో గొలుసుల మధు,వైష్ణవి,మహేష్, విఘ్నేశ్వరి, సంధ్య, మారుతి, భాస్కర్, ఉమాదేవి, వాసు,తదితరులు పాల్గొన్నారు

## మా వాటా మాకే పుస్తకం ఆవిష్కరణ చేసిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖమ్మం పాటి భిక్ష పతి, తన్నీరు రాంప్రభు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం ముందు వివిధ కుల సంఘాల నాయకులతో పాటు సామాజిక ఉద్యమ నాయకులు తౌడోజు సలేంద్రాచారి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.మంగళవారం ఈ ఆవిష్కరణ సందర్భంగా ముఖ్యఅతిథిగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖమ్మం పాటి భిక్ష పతి, తన్నీరు రాంప్రభు, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ ప్రజలు బిసిలు. బిసి లోని కులాలు విద్యాపరంగా, ఉద్యోగ పరంగా,సామాజికపరంగా, రాజకీయపరంగా,అన్ని రంగాలలో వెనుకంజులో ఉన్నారని మా వాటా మాకు దక్కాలని కోరుతూ అన్ని కులాలలో చైతన్యం తీసుకొని రావడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కులగణన చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఆ హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాలు సంఘటితమై తమ ఓటు హక్కును వినియోగించుకొని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అయినా కులగణన చేయకపోవడం బీసీలను విస్మరించడం అని అన్నారు. బీసీలపై ప్రేమ ఉంటే బీసీల పక్షపాతి అని అనుకుంటే, కులగణన జరిపి ,స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలుపరచి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. లేకపోతే రాష్టంలో ఉన్నటువంటి అన్ని కుల సంఘాలతో రాష్ట్రస్థాయి,లో జిల్లా,స్థాయిలో మండల స్థాయి లో సమావేశాలు సభలు ఏర్పాటు చేసి, ప్రజలను చైతన్యపరచుకొని హక్కులను సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పున్నం విష్ణు, అమరవాది శ్రవణ్, బహురోజు ఉపేందర్, మేడారపు బ్రహ్మాచారి, జక్కలి రాజు, నర్సింగోజు వీరాచారి, ఓరోజు వెంకటా చారి, వీరచారి,వివిధ బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత నాయకుల ఛలో హైదరాబాద్

మంద కృష్ణ మాదిగకు స్వాగతం పలుకుతూ ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీనీ దళిత మండల సంఘం ఎమ్మార్పీఎస్ నాయకులతో ఛలో హైదరాబాద్ ర్యాలీ30సం"రాల దండోరా పోరాటం విజయాన్ని చేరుకున్న సందర్భంగా మండలంలోని గ్రామ గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు దండై కదిలారు ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ మాదిగ



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లిఖార్జున్ మాదిగ ఆదేశాల అనుసారంగా మండల కమిటీ అధ్యక్షులు ఎర్రం రాములు,ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ మాదిగ,జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు మాదిగ,అధికార ప్రతినిధి మొగులయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీగా ఛలో హైదరాబాద్ పట్టణ కార్యక్రమంను విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో రాష్ట్ర దళిత సంఘాల నాయకులు, సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య, మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ మరియు ముఖ్య నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30సం"రాల దండోరా పోరాటం విజయాన్ని చేరుకున్న సందర్భంగా గ్రామ గ్రామం నుంచి దండై కదలి మంద కృష్ణ మాదిగకు ఘనంగా స్వాగతం పలికి ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీనీ విజయవంతం చేద్దామని అన్నారు.అదేవిధంగా భారత రాజ్యంగా నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో తుప్పలివెంకటేశం,నర్సిములు,ఎల్లయ్య,వెంకటయ్య,బంధయ్య,బిచ్చయ్య,వెంకటయ్య,రాములు, వెంకటయ్య,వెంకటయ్య,వెంకటయ్య,బాబు,అరవింద్,వెంకట్రాములు,భీమ్ సేన్,యాదగిరి, వెంకట్,బాను,ప్రేమ్,అంజి,కరుణాకర్,శ్రీను తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు చదువే లక్ష్యం కావాలి

చదువే జీవితంలో అభివృద్ధికి సమస్యలకు పరిష్కారం ఇమాంపేట మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థినిలకు బెడ్ షీట్లు అందజేసిన రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: విద్యార్థులకు చదువే లక్ష్యం కావాలని చదువే జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ అభివృద్ధి బాటలో పయనింప చేస్తుందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన భూక్య దామోదర్ తల్లి భూక్య లక్ష్మి జ్ఞాపకార్థం ఇమాంపేట మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థినిలకు అందజేసి బెడ్ షీట్స్ ను విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. తాను పాఠశాలను దత్తత తీసుకొని ఇప్పటికే 10 లక్షల విలువ చేసే పరుపులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే మూడు లక్షల రూపాయలతో తలుపులు కిటికీలను రిపేరు చేయించడంతో పాటు బెంచీలకు రంగులు వేయించినట్లు వివరించారు. మోడల్ స్కూల్ సమస్యలపై కలెక్టర్కు విన్నవించగా ఆయన ఏడు లక్షలు కేటాయించడం హర్షిణీయమన్నారు. విద్యార్థులు చదువుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని సమాజం అభివృద్ధి చెందితే దేశం బాగుంటుందన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు. తాను మోడల్ స్కూల్ కు కంప్యూటర్ లు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. మోడల్ స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంబిబిఎస్ లో సీట్లు సాధిస్తారని ప్రిన్సిపల్ చెప్పడం అభినందనీయమన్నారు. పాఠశాలకు మంచి ప్లేగ్రౌండ్, సిసి రోడ్డు, బాస్కెట్బాల్ కోర్టు ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిడిఓ పూలమ్మ, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, దాత భూక్య దామోదర్, ప్రిన్సిపల్ శంకర్ నాయక్, కేజీబీవీ ప్రిన్సిపల్ హుక్సేన బేగం, నాయకులు వల్దాస్ దేవేందర్, ప్రభాకర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలను తనిఖీ చేసిన పాల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆఫీసర్స్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,అశ్వపురం మండలంలోని కాల్చిన ఇటుక బట్టీలను తనిఖీ చేసిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కొత్తగూడెం ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవీందర్,ఏఈ సంగీత లక్ష్మి.అశ్వాపురం మండలంలోని బిజీ కొత్తూరు గొల్లగూడెం సీతారామపురం తదితర ప్రాంతాల్లో 200 పైగా ఇటుక బట్టీలు ఉన్నట్లు గుర్తించి, స్థానిక తహసిల్దార్ను అడిగి వివరాలు సేకరించిన పొల్యూషన్ బోర్డ్ అధికారులు.పూర్తి నివేదికను. కలెక్టర్కు అందజేస్తామని తెలిపారు. వీరితో పాటు ఫిర్యాదురుడు,సమాచార హక్కు చట్టం కార్యకర్త బోడ లక్ష్మణరావు. తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని బస్టాండ్ నుండి యువకులు విద్యార్థులచే హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు జాతీయ భావం పెంపొందించుకొని దేశభక్తులుగా మారితేనే దేశం సుసంపన్నంగా ఉంటుందని ప్రతి ఒక్క భారతీయుడు భారతదేశంపై ప్రేమ పెంచుకొని జాతీయవాదులుగా మారాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరవేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ బీజేవైఎం మండల అధ్యక్షులు పబ్బు వంశీ చింతకింది కిషోర్ మునుగోడు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం రమణగొని శంకర్ భత్తుల జంగయ్య ఆలె చిరంజీవి పోలోజు శ్రీధర్ బాబు కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకొని మల్లేష్ చింతపల్లి వినయ్ అంతటి నరేష్ పందుల శరత్ మల్లారెడ్డి ఎలిజాల శ్రీను శివ పవన్ సంతోష్ మంజునాథరెడ్డి సాయి సన్నీ వినయ్ రెడ్డి వివిధ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు చట్టసభలో రిజర్వేషన్లు కల్పించాలి



"దాసరి ఉష"
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపెల్లి లో ఈ నెల 20న,జరుగు బీసీ సదస్సును విజయవంతం చేయండిబీసీ నాయకురాలు దాసరి ఉష దేశవ్యాప్తంగా సమగ్ర పూల గణన జరపాలని బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పెద్దపల్లి పట్నంలోని ఎంబి గార్డెన్ లో బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారుఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ,, బీసీల కుల గణన చేయాలని బీసీ నాయకులందరూ ఒకే వేదిక పైకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికైనా బీసీలు ఐక్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ కులదరణ చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు ఈనెల 20 న,పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎంబి గార్డెన్లో జరుగు బీసీ సదస్సుకు అధిక సంఖ్యలో బీసీలు హాజరై సదస్సును విజయం విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, కేశవ్ రామ్ సిమెంట్ ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి ,మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ , మాజీ జడ్పిటిసి గంట రాములు యాదవ్ జిల్లాలోని బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తదితరుల పాల్గొన్నారు.

## శరీరాలను మట్టిలో వృధా పోనీయకుండా దానం చేసి ధన్య జీవులు కావాలి



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

అంతర్జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి జడ్.పి.హెచ్.ఎస్ ఓదెల లోని టీచర్లకు, విధ్యార్థులకు అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు సమాజంలో ప్రమాదాలతో మరియు ప్రాణాంతక వ్యాధులతో అవయవాలు దెబ్బతిని ప్రతి 15 నిముషాల కొకరు అర్ధాంతర మరణాలకు గురి అవుతున్నారని భీష్మాచారి అన్నారు ఈ మరణాలను తగ్గించేందుకు మార్గం బ్రెయిన్ డెడ్ అయిన వారు అవయవదానం చేయడమేనని తెల్పారు.ఈ అవయవ,శరీర,నేత్రదానాల పట్ల అవగాహన పొందిన ఓదెల మండలం చుట్టు పక్కల గ్రామాల ప్రజలు 180 నేత్ర, 3అవయవ,ఒక్కరు శరీర దానం చేసి ఆదర్శంగా నిలవడం స్పూర్తి దాయకమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,, సదాశయ ఫౌండేషన్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, మరణానంతరం ఉపయోగపడే అవయవ,శరీరాలను మట్టిలో వృధా పోనీయకుండా దానం చేసి ధన్య జీవులు కావాలని అలాగే ప్రతిమ మెడికల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవయవ దాన దినోత్సవం నిర్వహించడం జరిగినది పాల్గొన్నవారు ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ క్యాత%శీ%.మల్లేశం నరహరి. రాజమల్లయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ హెచ్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు. క్యాతఓ మల్లేశం టీచర్స్ హెచ్ఎం వెంగళపద్మ,బండి,శోభారాణి.కొమురెల్లి.అశోక్, సుమన్ ప్రాన్సిస్ రెడ్డి రాజేందర్ రెడ్డి.సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎలాంటి సమస్యలున్న మీకు అందుబాటులో ఉంటాను



బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో దాసరి ఉష ముఖ్య కార్యకర్తలను కలిసి మాట్లాడారు గత అసెంబ్లీ మరియు ఎంపీ ఎలక్షన్స్ జరిగిన తర్వాత పార్టీ కార్యకర్తలు పార్టీ నాయకత్వం కొంత వరకు అందుబాటులో లేకపోవడం పార్టీ కోసం పని చేసే వాళ్లకు ఏమి తోచని పరిస్థితి ఉన్నట్టు కార్యకర్తలు తెలుపగా మీరు ఎటువంటి బాధ పడాల్సిన అవసరం లేదు అని వారికీ చెప్పి మీకు ఎలాంటి సమస్యలున్న ఏమైనా అవసరాలు ఉన్న మీకు అందుబాటులో ఉంటాను అని కార్యకర్తలకి చెప్పారు రానున్న రోజుల్లో ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తు పోరాటం చేద్దాం ప్రజలకి ప్రభుత్వ హామీలు అన్ని అమలు చేసే వరకు ప్రశ్నిస్తూనే మన ఉద్యమం కొనసాగిద్దాం అని అన్నారు ఈ కార్యక్రమం లో తెలంగాణ జాగృతి మండల అధ్యక్షుడు జోంగొని వెంకటేష్ గౌడ్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగొని శ్రీకాంత్ గౌడ్,గూడెం మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్లాస్వామి,ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు మధుసుదన్ రెడ్డి, బండి సతీష్, బండ నిఖిల్, గట్టు మహేష్, అశోక్, కళ్యాణ్, కుమార్, రాధ, మహిళలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత గంజాయి డ్రగ్స్ కు దూరంగా ఉండాలి
## నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ మహమ్మారి బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు తమకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించడానికి ప్రణాళికబద్ధంగా ముందుకెళ్లాలన్నారు. గంజాయి డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడం లక్ష్యమన్నారు దీనికి అందరూ సహకరించాలన్నారు గంజాయి కి సంబంధించినటువంటి సమాచారమైన 87126 70266 నెంబర్ కు సమాచారం అందించాలన్నారు ఈ సందర్భంగా యువత విద్యార్థులను చైతన్యం చేస్తున్న డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ని అభినందించారు భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలన్నారు దానికి జిల్లా యంత్రాంగం తరపున ఎల్లప్పుడూ సహకారం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటీ శంకర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య,ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు రమావత్ లక్ష్మణ్ నాయక్ ,బుడిగ వెంకటేష్, స్పందన, పావని ,సంపత్, నవదీప్, తదితరులు పాల్గొన్నారు



# జమ్మికుంటలో ఘనంగా తిరంగా ర్యాలీ

ప్రజల్లో జాతీయ భావం పెంపొందించడమే లక్ష్యం
బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట పట్టణంలో జాతీయ వాదులు జాతీయ జెండాలను పట్టుకొని జమ్మికుంట పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో జాతీయ వాదులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం గర్వకారణంగా వుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయని సంతోషించారు. దేశ స్వాతంత్రం కోసం ఆనాటి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అశువులు బాసిన ప్రతి ఒక్కరిని స్మరించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుర్తు చేశారు. ఈరోజు మనం స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామంటే దానికి ఆనాడు స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన మహనీయులే కారణమని ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్రం కోసం అమరులైన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సంపత్ రావు పిలుపునిచ్చారు. ఆగస్టు 15వ తేదీ రోజున ప్రతి ఒక్కరూ ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేసి జాతీయ భావాన్ని వ్యక్త పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సంపత్ రావు,శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్, ఆకుల రాజేందర్,కోరే రవి, దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి,రాజేష్ ఠాకూర్,కొలకాని రాజు, అప్ప మధు, మోతే స్వామి,తుడి రవిచంద్ర రెడ్డి, కైలాష్ కోటి గణేష్, కొమ్ము అశోక్, బచ్చు శివ, గిరవేని విజేందర్, గండికోట సమ్మయ్య, రాకేష్ ఠాకూర్, కోండ్లే నగేష్ ,బూరుగుపల్లి రాము, గర్రపల్లి నిరుపారాణి, రాచపల్లి ప్రశాంత్, శనిగరపు రవి,గుర్రం పరశురాం, మేకల సుధాకర్ రెడ్డి, ఎనగనమండల రామస్వామి, దేవులపల్లి నవీన్, ఎండి రజియ, కేసస్వరూప, శ్రీవర్తి ప్రవీణ్, నాగపురి విజయ్,అన్నమయ్య, ఆవంచ వెంకటేష్, దారా కృష్ణ, బద్రి , ముకుంద సుధాకర్, అప్పల రవీందర్, ఆకుల పోచయ్య, తాళ్ల పెల్లి తిరుపతి, కుమారస్వామి,శ్రీవర్తి అఖిల్, యంసాని సమ్మయ్య, సిరియాల విజయ్, మాడిషెట్టి శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మాస్ లైన్ పార్టీ కార్యాలయం ప్రారంభం

కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం పీడిత ప్రజల సమస్యల పరిష్కారానికి కేంద్రాలుగా ఉండాలి
మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం
పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించిన పార్టీ సీనియర్ నాయకురాలు తాటి రత్తక్క
ప్రజా గొంతుక ఆగస్టు 13 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మూకమామిడి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మూకమామిడి సెంటర్లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది.ముందుగా పార్టీ జెండాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యదర్శి ముద్దా బిక్షం ఎగురవేశారు.అనంతరం మూకమామిడి ప్రాంతా పార్టీ సీనియర్ నాయకురాలు కామ్రేడ్ తాటి రతక్క రిబ్బన్ కత్తిరించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం పార్టీ మండల నాయకులు శాస్త్రబోయిన వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం మాట్లాడుతూ.నేడు మనం ప్రారంబించుకున్న పార్టీ ఆఫీసు ఈ ప్రాంత పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కేంద్రంగా వుండాలన్నారు.మన పార్టీ ఈ ప్రాంతంలో అనేక పోరాటాలు చేసి విజయం సాధించింది,ప్రదానంగా గిరిజన గిరిజనేతర పేద ప్రజలకు వేల ఎకరాల పోడు భూములు ప్రభుత్వ భూములు పంచి పేద ప్రజలను రైతులుగా తయారుచేసిందని అదేవిధంగా మూకమామిడి ప్రాజెక్టు సమస్యలపై పోరాటాలు చేసి పరిష్కరించిందని అన్నారు.అందుకే ఈ ఏరియా లో పార్టీ చాలా పటిష్ఠమైన నిర్మాణం కలిగివుంది అన్నారు.గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిసిన వంద రోజుల్లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికలకు ముందు చెప్పారు,గెలిచి ఇప్పటికీ రెండు వందల రోజులు కావస్తున్న ఇంకా చాలా సమస్యలు పరిష్కానికి నోచుకోలేదని ఈ సమస్యల పరిష్కారానికి పార్టీ నాయకత్వంలో ఉద్యమాలు చేయాలని అన్నారు.పేదలకు ఇండ్ల స్థలాలు,ఇండ్ల సమస్య.రేషన్ కార్డుల సమస్యలు చాలా తీవ్రంగా వుందన్నారు.ఎన్నికలకు ముందు చెప్పిన విదంగా బేషరతుగా ప్రతి రైతుకి రెండు లక్షలు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేసారు.ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి జి ప్రభాకర్,జిల్లా నాయకులు అమర్లపుడి రాము నూపా భాస్కర్,కల్లూరి కిషోర్,పోతుగంటి లక్ష్మణ్,నిమ్మల రాంబాబు,మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ కళాకారులు పాటలు నృత్యాలు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలబడ్డాయి.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు కుర్సం ముత్యాలరావు,వాసం బుచ్చిరాజు,మాజీ ఎంపిటీసి లు నూపా సరోజినీ,మడకం విజయ,మండల నాయకులు యర్రగొర్ల రామారావు, నకిరకంటి నాగేశ్వరరావు, పద్దం లక్ష్మణరావు, వెలకం చలమన్న,బండారు నాగేంద్రబాబు మడకం ఎర్రయ్య మెచ్చు వెంకన్న,కాకా బాబురావు ముత్యం బిక్షం హిబ్రహీం,దాసరి,పబ్బుశ్రీను తుర్సం భవాని పొడియం కీసరి బాబురావు పాయం రాజులు కోర్స లక్ష్మణరావు హైద కోటేష్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







# నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు!

హుజూరాబాద్ పరిధిలోని పెద్దాస్పత్రుల్లో వైద్యుల్లేరు సదుపాయాలు అంతంత మాత్రమే.. ఏడాది క్రితం నుంచి సమస్యలపై గళం వినిపిస్తోన్న సబ్బని వెంకట్ ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వా ఆస్పత్రుల్లో "నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు" అనే పరిస్థితి నెలకొంది. ఆస్పత్రుల్లో వైద్యులు సరిపడా కాదు కనీసంగా కూడా లేకపోవడంపై జనం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాగా, హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట మండలకేంద్రాలలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సదుపాయల, డాక్టర్ల కొరత ఉందని ఏడాది క్రితం నుంచి ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్‌ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ చెప్తూనే ఉన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గకేంద్రంలో వంద పడకల ఆసుపత్రి కట్టించినంత మాత్రాన సరిపోదని, అందులో పది మంది నైపుణ్యం ఉన్న వైద్యులు కూడా లేరు అని చాలా సందర్భాల్లో వెంకట్ ఉద్ఘాటించారు. కరోనా తర్వాత అందరినీ వెంటాడేది గుండెపోటు భయమని, గుండెపోటు వచ్చిన వెంటనే సరైన సమయంలో స్పందించి హాస్పటల్ కి తరలించిన కూడా హాస్పిటల్ లో సరైన గుండె వైద్య నిపుణులు, వైద్య పరికరాలు లేక ప్రజలు మృత్యువాత పడుతున్నారని వివరించారు. నెలలో కనీసం నియోజకవ్యాప్తంగా పదుల సంఖ్యలో చనిపోతున్న కూడా అధికారులు, రాజకీయ నాయకులు పట్టించుకోవట్లేదని ఏడాది క్రితమే ఓ ఇంటర్వ్యూలో వెంకట్ వ్యాఖ్యానించారు. సబ్బని పదునైన మాటలకు ఉలిక్కిపడుతున్న రాజకీయవర్గాలు సబ్బని వెంకట్ మాట్లాడినా, అడుగేసినా రాజకీయ పార్టీల నాయకులు ఉలిక్కి పడుతున్నట్టు తెలుస్తోంది. సబ్బని ఏది మాట్లాడిన ఒక ట్రెండ్ సెట్ అవుతున్నదని, ఆయన పండ్ల మార్కెట్ అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం ప్రకటించి మద్దతుగా ఉంటానని ప్రకటించగానే.. రాజకీయ కల్లోలం చెలరేగింది. ఆయనకు రాజకీయ ఆపేక్ష లేకున్నా, ఎందుకు ప్రకటించారు, అసలే బలమైన నేత, పేద, మధ్య తరగతి ప్రజలలో విపరీతమైన వ్యక్తిగతమైన ఇమేజ్ ఉన్న వెంకట్ అడుగు వేయగానే ఒకింత భయందోళనలకు గురై వెంటనే.. రాజకీయ నాయకులు కూడా స్పందించాల్సిన అవసరం ఏర్పరిచారు. మొన్న కూడా ఆయన ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య పరికరాలు, డాకర్ల కొరత గురించి ఒక వీడియో విడుదల చేయగానే స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారి పార్టీ ఆఫీసులో ఈ అంశం పైన మీడియా సమావేశం ఏర్పాటు చేశారంటే వెంకట్, ప్రజలనే కాదు నాయకులను సైతం ఎంత ప్రభావితం చేస్తున్నారో అని ప్రజలు తీవ్ర చర్చ జరుపుతున్నారు. జనం చూపు సబ్బని వైపు!ఈటల రాజేందర్‌ను ప్రస్తుతం దాదాపుగా హుజూరాబాద్ ప్రజలు, కార్యకర్తలు మర్చిపోయారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదే. హుజూరాబాద్‌లో 20 ఏండ్ల కాలంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారు కానీ, నిరుద్యోగుల కోసం పరిశ్రమలు, విద్యార్థుల కోసం కళాశాలలు నిర్మించలేదనే అభిప్రాయం ప్రతి యువకుడిలో నాటుకుపోయింది. అసెంబ్లీ ఎలక్షన్స్ లో ఈటల రెండు నియోజకవర్గాలలో పోటీ చేయడం, ఆయన మీద తీవ్ర వ్యతిరేకత వల్ల ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో కౌశిక్‌రెడ్డి గెలిచినా, కాంగ్రెస్ పార్టీ నుండి ప్రణవ్ మీద కొంత సానుభూతి ఉన్నా నియోజకవర్గవ్యాప్తంగా రాజకీయ అనిశ్చితి నెలకొందన్న చర్చ ఉంది. నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. తద్వారా అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు సబ్బని వైపు చూస్తున్నారు. ఆయన ఇప్పటికిప్పుడు రాజకీయ రంగ ప్రవేశం చేస్తే అన్ని పార్టీలు ఖాళీ అయ్యే పరిస్థితి కనిపిస్తోందనేది రాజకీయ వర్గాల మాట. హుజూరాబాద్ ప్రజలు మాత్రం వెంకట్ ద్వారా ఒక కొత్త రాజకీయం చూస్తున్నారు. ఎప్పుడు, ఏ విధంగా అడుగులు వేస్తాడో? అని ఆయన వ్యూహం ఏంటో అర్థం కాక రాజకీయ నాయకులు తలలు పట్టుకుని ఆలోచన చేస్తున్నారు. ఆయన వస్తే సగం మంది 2 వ స్థాయి నాయకుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుందనే చర్చ ఉంది. మొత్తంగా సబ్బని వెంకట్ కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో సంచలనంగా మారారు. అజాతశత్రువు 'సబ్బని'పదునైన మాటలతో ఎదుటివారిని ఆలోచింపజేసే విధంగా సబ్బని వెంకట్ మాట్లాడుతున్న తీరును హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజానీకం నిశితంగానే గమనిస్తోందని చెప్పొచ్చు. రాజకీయ వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల్లో పేరు సంపాదించుకున్న సబ్బని వెంకట్.. అజాతశత్రువుగా పేరు గాంచారు. సేవా కార్యక్రమాలతో అందరి హృదయాలతో స్థానం పొంది..ఆదరాభిమానాలు చూరగొన్న వెంకట్ ను నాయకుడిగా చూడాలని కొందరు భావిస్తున్నారు. తాను రాజకీయ నాయకుడిని కాదని కేవలం 'నాయకుడి'నని సబ్బని వెంకట్ స్పష్టంగా పేర్కొంటున్నప్పటికీ..సమీప భవిష్యత్తులో ఆయన అడుగులు, ఆలోచనలు రాజకీయాల్లోకి వచ్చేలా ఉంటాయోమననే చర్చ అయితే రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.



## సింగరేణియన్ మరియు ఉత్తమ కార్మికులు వీరే

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) ఆగస్టు13 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకు గాను ఉత్తమ సింగరేణియన్ గా అయినవేల్లి శ్రీనివాసరావు, ఫిట్టర్, కిష్టారం ఓసి మరియు ఉత్తమ కార్మికులుగా 1) పాటర్లపాటి విజయ్ భాస్కర్, ఫిట్టర్, పద్మావతిఖని, 2) కున్సోత్ రామచందర్, కోల్ కట్టర్, పద్మావతిఖని, 3) జి. బాలసుబ్రమణ్యం, ఎలక్ట్రీషియన్, జేవిఆర్ ఓసి, 4) ఎం. వెంకటేశ్వర్ చారి, ఈపి ఆపరేటర్, జేవిఆర్ ఓసి 5) బొక్క శ్రీనివాస్, ఈపి ఆపరేటర్, కిష్టారం ఓసి 6) ఆవునూరు రాజేశ్వరరావు, జనరల్ మజ్దూర్, కిష్టారం ఓసి, 7) ఎం. సురేందర్, కన్వేయర్ ఆపరేటర్, ఆర్.సి.హెచ్.పి 8) ఎరవెల్లి నగేష్ జనరల్ మజ్దూర్, జేవిఆర్ సిహెచ్‌పి ఎంపిక చేయడం జరిగింది.

వీరిలో ఉత్తమ సింగరేణియన్ గా ఎంపిక అయిన అయినవేల్లి శ్రీనివాసరావు, ఫిట్టర్ కి సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ లో జరుగు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి కాలరీస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ చే సన్మానం జరుపబడును.

అలాగే ఉత్తమ కార్మికులుగా ఎంపిక చేయబడిన వారికి 15.08.2024న రుద్రంపూర్ ప్రొ.జయశంకర్ గ్రౌండ్స్ నందు ఉదయం 09.00గంటలకు జరుగు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం చేతుల మీదుగా సన్మానం జరుగును.

## చిరుధాన్యాల పంటల పద్ధతుల పై రైతులకు అవగాహన







ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూరు మండలం కేంద్రంలో రైతువేదిక నందు వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్నటువంటి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్( దృశ్యశ్రవణ ) విధానం ద్వారా అవగాహన కార్యక్రమం లోభాగంగా రైతులకు మొక్కజొన్న మరియు చిరుధాన్యాల పంటల యాజమాన్య పద్ధతుల పైన శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరిగింది మరియు రైతుల సందేహాలను కూడా అడిగి తెలుసుకుని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలేరు ఏ డి ఏ వెంకటేశ్వర్ రావు ఆత్మకూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం




టీపీపీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- మునుగోడు పట్టణ కేంద్రములోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీపీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్ మాట్లాడుతూ%ొ% గత ప్రభుత్వం వారి సంపాదనలో పడి అభివృద్ధి విషయం మరిచిపోయారని, రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి 10 ఏండ్లలో కూడా చేయలేదని అయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టుగా అధికారంలోకి రాగానే ప్రణాళిక ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 32 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేశారన్నారు. గత 10 ఏండ్లు బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి చేయకుండా వారి జేబులు నింపుకోవడమే సరిపోయిందని, పరిపాలనని గాలికి వదిలేశారన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి అవుతుందని, విదేశాల నుంచి పెట్టుబడులతో వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఓబీసీ అధ్యక్షులు బట్టు శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి వెంకటయ్య, వంగూరు చంద్రయ్య, శివలింగం, మేకల రాములు,గోసుల శీను తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి చెక్కులు పంచిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దంపతులు

రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది బీఆర్ఎస్ పార్టీఆరు గ్యారంటీల అమలు చేసేవరకు పోరాడుతాండిసెంబర్ 9 నుంచి జరిగిన పెళ్లిలన్నింటికీ తులం బంగారం ఇవ్వాలిహుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల పెన్నిధి అయ్యాడని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గం లోని చెల్పూర్, ఇంద్రనగర్ రాజ పల్లి, రాంపూర్ రంగాపూర్ పోతిరెడ్డిపేట్, సిర్సపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. పేద బిడ్డల పెళ్లిల కోసం ఉన్నతంగా ఆలోచించి మహెూత్తరమైన కల్యాణ లక్ష్మి అనే పథకాన్ని తీసుకుచ్చి ప్రతి పేద ఇంటి మేనమామ అయ్యాడని అన్నారు. అలాగే కెసిఆర్ కిట్, దళిత బంధు, రైతుబంధు, రుణమాఫీ, వృద్ధాప్య పింఛన్ల పెంపు, వికలాంగుల పెన్షన్ల పెంపు లాంటి ఎన్నో పథకాలు కేసీఆర్ తీసుకువచ్చారన్నారు. పేదవాళ్లకు తాగునీరు అందించాలనే సంకల్పంతో మిషన్ భగీరథ చేపట్టారని, రైతుల కళ్ళల్లో ఆనందం చూసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు దేశంలో ఎక్కడా లేనివిధంగా 24 గంటల కరెంటు అందించిన ఘనత కూడా కేసీఆర్ దే అని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంపై పోరాటం చేస్తుందన్నారు. అలాగే కళ్యాణ లక్ష్మీ పథకం కింద లక్ష 116 లతోపాటు తులం బంగారం ఇస్తానని చెప్పారని వెంటనే దానిని లబ్ధిదారులందరికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే డిసెంబర్ 9 తర్వాత పెళ్లిళ్లు చేసుకున్న వారందరికీ ఈ పథకం కింద తులం బంగారం ఇవ్వాలని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తన సతీమణి శాలినీరెడ్డి తో కలిసి లబ్దిదారుల ఇంటికి వెళ్లి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఏ కుటుంబానికి కష్టం వచ్చినా నేనున్నానంటూ ఎక్కడ ఏ సమస్యనైనా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ప్యాక్స్ చెర్మన్ కొండల్ రెడ్డి జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ చైర్మెన్ లు గందె రాధిక శ్రీనివాస్, తక్కలపల్లి రాజేశ్వరరావు, మాజీ మార్కెట్ చెర్మన్ సత్యనారాయణ రావు ,పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ఎంపీపీ రాణి,సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, ఇంద్రసేనా రెడ్డి, రవీందర్ రావు,వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు, కౌన్సిలర్లతోపాటు అధికారులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు

అప్పగించరాదు-సి ఐ టి యు ఎంఈఓ ఆఫీస్ ముందు ధర్నా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//



రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణ ను హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కు ఇచ్చే ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యలి డిమాండ్ చేశారుమంగళవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్( సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా చేసి ఎంఈఓ అరుంధతికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ 2024 జూన్ 27న రాష్ట్ర ముఖ్యమంత్రి హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులతో సమావేశమై సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు అధ్యయనం చేయాలని సూచించారు. ఇది సరైనది కాదు ఈ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 54,202 మంది మధ్యాహ్న భోజన కార్మికులు గత 24 సంవత్సరాలుగా అనేక కష్టనష్టాలు ఓర్చి పని చేస్తున్నారు. వీరిలో అత్యధికులు ఎస్సీ ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన మహిళలు వీరి ఉపాధిని పరిగణలోకి తీసుకోకుండా మొత్తం పథకం నిర్వహణ హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ నిర్ణయం వలన మధ్యాహ్న భోజన కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డులో పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కార్మికులకు సకాలంలో బిల్లులు రాకపోయినా అప్పులు చేసి పిల్లలకు వండిపెట్టి అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను అర్థం చేసుకొని వారి గురించి ఆలోచిస్తారని విశ్వాసంతో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల కు మూలికపై తాడుపండి పడ్డట్టు కార్మికులకు అన్యాయం చేస్తూ కేంద్రీకృత వంటశాలను తీసుకొచ్చి కార్మికుల పొట్టలు కొట్టే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పదివేల రూపాయల వేతనం నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ ,దొడ్డి అండాలు మహేశ్వరి ,వెంకటమ్మ , దండెంపల్లి పార్వతమ్మ, దేబోరా, పుష్పలత ,ముత్యాలు ,అలివేలు తదితరులు పాల్గొన్నారు

## గూడెం గ్రామంలో వీధి కుక్కల దాడి...

మండలంలో అనేక గ్రామాలలో వీధి కుక్కల బెడద ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:



ఓదెల మండలంలో పలు గ్రామాలలో కోతులు కుక్కలు బెడద విపరీతంగా ఉండడంతో ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. అధికారులు వీటిని నియంత్రించకపోవడం విచారకరమని కోతులు గ్రామాలలో మనుషులపై అనేక దాడులు నిర్వహిస్తున్నాయని ఇండ్లపై ఎక్కి సైరా విహారం చేసి విధ్వంసం సృష్టిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ నేపథ్యంలో కుక్కలు కూడా నియంత్రించకపోవడం విపరీతంగా వాటి సంఖ్య పెరిగి ఎక్కడ పడితే అక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని మీద పడి కొరకడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాజాగా గూడెం గ్రామంలో రేగుల ఈశ్వర్ ప్రసాద్ ఆరు సంవత్సరాలు రేవెల్లి వినయ్ 12 సంవత్సరాల అబ్బాయిని వీధి కుక్కలు వెంటబడి కరిచి గాయపరిచాయని పిల్లలను ఇద్దర్నీ వెంటనే కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారని సమాచారం ఈ నేపథ్యంలో వీధి కుక్కల నియంత్రణ చర్యలు తీసుకోకపోవడం వీధి కుక్కల నియంత్రణలో అధికారుల అలసత్వంతో నిండు ప్రాణాలను బలిగొనే అవకాశం ఉందని వీధి. కుక్కల దాడుల్లో పిల్లలు మహిళలు వృద్ధులు పైపడి గాయపరుస్తున్నాయని మండలంలో అనేక గ్రామాలలో వీధి కుక్కల బెడద విపరీతంగా ఉండి. ఈ నేపథ్యంలో వీధి కుక్కల కూడా మనసు లాగే జీవించే హక్కు ఉంది వీధి కుక్కలను జనావాసాల దూరంగా వదిలిపెట్టి వాటికోసం ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేసి ఆహార అందించాలని కానీ ఎక్కడా కూడా అలాంటి చర్యలు చేపట్టలేదు వీధి కుక్కల నియంత్రణలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహిస్తుందని స్పష్టంగా కనిపిస్తుందని పలు విమర్శలు వస్తున్నాయి వీధి కుక్కలు గర్భం దాల్చే సీజన్ మొదలు అవడంతో విపరీతంగా బజార్ల వెంట తిరుగుతూ కనిపించిన వారిపై పిల్లలు పై దాడులు చేస్తున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల్లో గ్రామాల్లో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయాలని ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే వీధి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



గోపాల్ పేట: గోపాల్పేట్ మండల కేంద్రంలో హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం బీజేవైఎం అధ్యక్షుడు శివ అధ్యక్షతన పెద్దిరెడ్డి తిరుపతి రెడ్డి మండల అధ్యక్షుడు గారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గారి విగ్రహాన్ని శుద్ధి చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి శ్రీశైలం గారు రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి మరియు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 ఆగస్టు రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు అన్ని మండల కేంద్రాల్లో జాతీయ నాయకుల విగ్రహాలను శుద్ధిచేసి వారిని పూలమాలతో సత్కరించాలని పిలుపునివ్వడం జరిగింది జాతీయ నాయకుల వారి ఆశయాలను సిద్ధించే విధంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలియజేశారు భవిష్యత్ తరాల కోసం జాతీయ నాయకులను గౌరవించే విధంగా మనకోసం భవిష్యత్ తరాల కోసం స్వాతంత్రం కోసం పోరాటం చేసి వారి ప్రాణ త్యాగ ఫలితంగానే స్వాతంత్రం రావడం జరిగింది కాబట్టి జాతీయ నాయకులను స్మరించుకొని వారి ఆశయాలను పిల్లలకు పెద్దలకు మహిళలకు అన్ని సామాజిక వర్గాలకు తెలియజేసే విధంగా ముందుకు వెళ్లాలని తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో రాకాసి అరవింద్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు నాగరాజు అశోక్ రెడ్డి నాగరాజు, అశోక్ రెడ్డి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అరుణమ్మ మండల ఉపాధ్యక్షుడు ఓబీసీ మోర్చా అధ్యక్షులు సురేష్ తిరుపతి మల్లికార్జున బంగారి విడత నారాయణ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా జనరల్ సెక్రెటరీగా శ్రీపతి నియామకం






ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు రాజేష్ యాదవ్ మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీగా శ్రీపతి రాములు నియమించడం జరిగింది. శ్రీపతి రాములు మాట్లాడుతూ... నా నియమాకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు రాజేష్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డికి, ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ చైర్మన్ మొహమ్మద్ యాసిన్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ నియమ నిబంధనలు పాటిస్తూ సంస్థ లక్ష్యాల కోసం పనిచేస్తానని పేద ప్రజల అభ్యున్నత కోసం నా వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.

# తడ్కల్ లో ఉపాధి హామీ పనులపై తనిఖీ



కంగ్టి మండల ఆగస్టు13 ప్రజా గొంతుక న్యూస్

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో డిఆర్పిఓ రజిత ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి తిరుగుతూ ఉపాధి హామీ పథకం పనులు చేసిన డబ్బులు వచ్చాయా ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పదని వివరించారు.తడ్కల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు గ్రామసభ ఉంటుందని అమె తెలిపారు. గ్రామంలోని ఉపాధికులు విధిగా హాజరు కావాలని కోరారు.

# నకిలీ విలేకరుల అక్రమాలపై కఠిన చర్యలు - మంచిర్యాల డీసీపీ భాస్కర్



నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలని డీసీపీకి ఫిర్యాదు చేసిన జర్నలిస్ట్ సంఘ నాయకులు

మంచిర్యాల జిల్లాలో కొంతమంది జర్నలిస్టుల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో అక్రమ వసూళ్లకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల డీసీపీ భాస్కర్ తెలిపారు.డీసీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో విలేకరుల పేరు చెప్పి విద్యాసంస్థలు,ఇతర సంస్థలకు ఫోన్ లు చేసి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే జిల్లాలో నకిలీ విలేకరులపై పలు కేసులు నమోదు చేశామని,ఇకముందు ఎవరైనా నకిలీ విలేకర్లు బెదిరింపులకు పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.జర్నలిస్టులు కాని వాళ్లు ద్విచక్రవాహనాలపై, కార్లపై ప్రెస్ స్టిక్కర్ వేసుకొని తిరిగినట్లయితే మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.అనర్హులు వాహనాలపై ప్రెస్ స్టిక్కర్ వేసుకున్నట్లయితే వాటిని తొలగించాలని పోలీస్ తనిఖీలలో దొరికితే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

# ఉత్తమ సింగరేణియన్ మరియు ఉత్తమ కార్మికులు వీరే

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి .ఆగస్టు 13/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకు గాను ఉత్తమ సింగరేణియన్ గా అయినవేల్లి శ్రీనివాసరావు, ఫిట్టర్, కిష్టారం ఓసి మరియు ఉత్తమ కార్మికులుగా 1) పాటర్లపాటి విజయ్ భాస్కర్, ఫిట్టర్, పద్మావతిఖని, 2) కున్సోత్ రామచందర్, కోల్ కట్టర్, పద్మావతిఖని, 3) జి. బాలసుబ్రమణ్యం, ఎలక్ట్రీషియన్, జేవిఆర్ ఓసి, 4) ఎం. వెంకటేశ్వర్ చారి, ఈపి ఆపరేటర్, జేవిఆర్ ఓసి,

5) బొక్క శ్రీనివాస్, ఈపి ఆపరేటర్, కిష్టారం ఓసి 6) ఆవునూరు రాజేశ్వరరావు, జనరల్ మజ్దూర్, కిష్టారం ఓసి, 7) ఎం. సురేందర్, కన్వేయర్ ఆపరేటర్, ఆర్.సి.హెచ్.పి 8) ఎరవెల్లి నగేష్ జనరల్ మజ్దూర్, జేవిఆర్ సిహెచ్పి ఎంపిక చేయడం జరిగింది. వీరిలో ఉత్తమ సింగరేణియన్ గా ఎంపిక అయిన అయినవేల్లి శ్రీనివాసరావు, ఫిట్టర్ గారికి సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ లో జరుగు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి కాలరీస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ చే సన్మానం జరుపబడును.







అలాగే ఉత్తమ కార్మికులుగా ఎంపిక చేయబడిన వారికి 15.08.2024న రుద్రంపూర్ ప్రొ.జయశంకర్ గ్రౌండ్స్ నందు ఉదయం 09.00గంటలకు జరుగు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం చేతుల మీదుగా సన్మానం జరుగును.

# మాదారం ఎం.వి.కె. పై ఇంక్లైన్లో 5 లీటర్లు గుడుంబా స్వాధీనం



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం వి కె పై ఇంక్లైన్ ప్రాంతం లో గుడుంబా తయారు చేస్తున్నారు అనే సమాచారం మేరకు ఎస్ఐ సౌజన్య, సిబ్బంది తో వెళ్లి తనిఖీ చేయగా అక్కడ సుమారు 20 లీటర్లు గుడుంబా తయారీకి సిద్ధం గా ఉన్న బెల్లం పానకం గుర్తించడం జరిగింది. అదేవిధంగా 05 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగింది. గుడుంబా తయారు చేసి అమ్ముతున్న బానోత్ రమేష్ తండ్రి చందు ,25,లంబాడా , అగ్రికల్చర్ ,దేవులగూడ గ్రామం రెబ్బనా, ప్రస్తుతం అరెస్టు చేసి తదుపరి విచారణ నిమిత్తం మాదారం పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినారు

# శ్రీధర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన :-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఆగస్టు 13:-




చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి, హత్యకు గురైన విషయం తెలిసిందే మంగళవారం నాడు శ్రీధర్ రెడ్డి,కుటుంబాన్ని రాష్ట్ర బి.ఆర్.యస్.నాయకులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ప్రమర్శించారు. అనంతరం చిన్నంబావి మండల కేంద్రంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీధర్ రెడ్డి, హత్య జరిగి మూడు నెలలు కావస్తున్నా కేసు ముందుకు సాగాక పోవడం ఆశ్చర్యంగా ఉందని, ఈ కేసును రాజకీయ ఒత్తిడిల కారణంగా పోలీసులు నీరుగారుస్తున్నారని అన్నారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సిట్టును ఆదేశించిన, సిట్టు బృందం ఘటన స్థలాన్ని పరిశీలించిన ఇప్పటి వరకు కేసులో ఎలాంటి పురోగతి సాధించకపోవడం పోలీసు శాఖ కు ఒక మచ్చ అని అన్నారు. మేము డిజిపి ని కోరేది ఒక్కటే వారం పది రోజుల్లో నిందితులను గుర్తించాలని, నిందితులను గుర్తించని పక్షాన శ్రీధర్ రెడ్డి, కుటుంబ సభ్యులతో పాటు బిఆర్ఎస్ కార్యకర్తల తో కలిసి నేరుగా డీజీపీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. పోలీసులు నిందితులను పట్టుకోమంటే వారిని వదిలిపెట్టి బాధిత కుటుంబ సభ్యులకు చెందిన వ్యక్తులను ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు సమంజసం అని, బిఆర్ఎస్ కార్యకర్తలను బెదిరింపులకు గురి చేయడం పోలీస్ శాఖకు తగదని ఆయన అన్నారు. నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే ఒక పెద్ద మనిషి రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి గా ఉండి ఘటన జరిగి మూడు నెలలు కావస్తున్న బాధిత కుటుంబాన్ని పరామర్శించక పోవడం, పైగా హత్యకు గురైన శ్రీధర్ రెడ్డి పై నిరాధారణమైన ఆరోపణలు చేయడం తగదని ఆయన అన్నారు. రాష్ట్ర డిజిపి ఈ కేస్ పై చొరవ తీసుకొని వారం పది రోజుల్లో గా నిందితులను గుర్తించాలని డీజీపీని పత్రిక ముఖంగా కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, తో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు రంగినేని అభిలాషరావు, మాజీ జెడ్పిటిసి వెంకటరమణమ్మ, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, బాధిత కుటుంబ సభ్యులు శేఖర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు చిన్నారెడ్డి,రామన్ గౌడ్,కురుమయ్య,ఖాజా భాషా, యువ నాయకులు పరమేష్,జి.వి.కె.నాయుడు,జింకల రమేష్,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# అర్చక సంఘం చేయూత



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మండల పరిధిలోని సున్నం బట్టి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పంతులుగా సేవలందిస్తున్న జిలకర వీరయ్య కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దూపదీప నైవేద్య అర్చక ఆత్మీయ సమ్మేళన సంఘం వారు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల కాలంలో జీలకర్ర వీరయ్య కంటికి శాస్త్ర చికిత్స జరగగా, ఆయన కుమారుడు కు కూడా రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ నేపథ్యంలో వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురవడంతో జిల్లా ధూప దీప నైవేద్య అర్చక ఆత్మీయ సమ్మేళన సంఘం వారికి అండగా నిలిచింది. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పురాణం కిరణ్ కుమార్ శర్మ, అంజనీ కుమార్ శర్మ ఆదేశాల మేరకు జిల్లా కోశాధికారి ప్రసాదశాస్త్రి, ఉపాధ్యక్షులు ఆరుట్ల రాజగోపాల్ ఆచార్యులు, ఈసీ మెంబర్ రాఘవ శర్మ, నోముల భీష్మ చారి చేతుల మీదుగా జిలకర వీరయ్య కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు



రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన యండి.షకీల్ బ్రెయిన్ సర్జరీతో ఓవైసి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పిటిసి శ్రీ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో షకిల్ కుటుంబ సభ్యులకు15,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక నాయకుల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పి కోఆప్షన్ మెంబర్ ముజీబుర్ రహమాన్ రషీద్, అఖిల్, శ్రీశైలం, ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులపై దాడులను అరికట్టాలి




కలకత్తాలో వైద్యురాలిని రేప్ చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి - వైద్యుల రక్షణ కోసం దేశవ్యాప్తంగా చట్టం తీసుకుని రావాలి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: కలకత్తాలో  ట్రైనీ డాక్టర్ ని రేప్ చేసి దారుణంగా హత్య చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట పట్టణంలో ఐఎమ్ ఎ ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య కళాశాల విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రామ్మూర్తి యాదవ్, రమేష్ నాయక్ లు మాట్లాడుతూ కలకత్తా లో వైద్యురాలిపై దాడి చేసి హత్య చేయడం అత్యంత దారుణమని, దేశంలో వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. దేశవ్యాప్తంగా వైద్యుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకుని రావాలని అన్నారు. వైద్య కళాశాలలు, ఆసుపత్రులు పెరుగుతున్నాయి కాని సెక్యూరిటీ వ్యవస్థ లేదని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సెక్యూరిటీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సిసిటివిలు ఏర్పాటు చేయాలని అన్నారు. కలకత్తా సంఘటన లో న్యాయం జరిగేవరకు తమ పోరాటం ఆగదని, వైద్య సేవలు నిలుపుదల చేస్తామని అన్నారు. నిందితుని కఠినంగా శిక్షించాలని గతంలో తెలంగాణ రాష్ట్రములో ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు నిందితులను ఎన్ కౌంటర్ చేశారని, కలకత్తా సంఘటనలో  నిందితుని కాల్చి చంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎమ్ ఎ సూర్యాపేట  అధ్యక్షులు డాక్టర్ ఆనంద్, రమేష్ చంద్ర, వైద్యులు, వైద్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధిలో వెనుకబడ్డది ఎస్సీ కులాలే..?



ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) ఆగస్టు 13 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో సగం భూభాగం ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధిలో వెనకబడ్డది ఎస్సి కులాలే..? ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ జడ్పిటిసి,ఎంపీటీసీ స్థానిక ఎస్సీ కులాల రిజర్వేషన్ అమలు చేయాలని ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం హెడ్ ఆఫీస్ సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల కార్యక్రమంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ రాష్ట్ర కన్వీనర్.   గుగ్గిళ్ల పీరన్న లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాలకు తీరని అన్యాయం జరిగింది.ఏజెన్సీ ఉమ్మడి జిల్లాలు ఖమ్మం,వరంగల్,ఆదిలాబాద్, మహబూబ్ గర్ 4 జిల్లాలు 86 మండలాలు 10 లక్షల పైన జనాభా కలిగిన ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల తరపున ఒక్క ప్రజా ప్రతినిధి లేడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కులాల అభివృద్ధిపై వివక్షత చూపడాన్ని రాజ్యాంగ వ్యతిరేక చర్యగా భావిస్తున్నామన్నామని ఖండించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలను జనరల్ లో కలిపి గిరిజనేతరులుగా అభియోగం మోపి రాజ్యాంగ హక్కులకు దూరం చేయడం తగదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎస్సీ కులాల జనాభా పెరిగినందున జనాభా ఆధారంగా ఎస్సీ కులాల రిజర్వేషన్ 20 శాతం పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అంతోటి నాగేశ్వరరావు, చిత్ర పరిశ్రమ అధ్యక్షులు ధనరాజ్, తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకులు మ్యాచెస్, జానకిరావు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి నాయకులు గోడ్ల మోహన్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోరే భాస్కర్, రుద్రంపూర్ మాజీ ఎంపీటీసీ సలిగంటి శ్రీనివాస్, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మోదుగ జోగారావు, షెడ్యూల్డ్ కులాల కుల పోరాట జేఏసీ రాష్ట్ర యువజన సంఘాల కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్, చదలవాడ సూరి, ఇనుముల వెంకటేశ్వర్లు, మారపాక రమేష్ న్యాయవాది, మాదిగ ఐక్య సంఘాల సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, కత్తి బాలకృష్ణ, కండే రాములు, సలిగంటి కోమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ నియామకాలు

### ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

తెలంగాణ ముదిరాజ్ జెఏసి అధ్యక్షులు పోల్కం లక్ష్మీనారాయణ ముదిరాజ్ ఈ రోజూ జేఏసీ తరపున పలు నియామకాలు చేశారు ,

అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ జేఏసీ మత్స్యకారుల విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా లోకనబోయిన రమణ ముదిరాజ్ ను, జేఏసీ మెదక్ జిల్లా అధ్యక్షునిగా బండి గోపాలకృష్ణ ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చింతల దశరథ ముదిరాజ్ %ఽ% జింకల కృష్ణ ముదిరాజ్ లను నియమించడం జరిగింది,

ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ జేఏసీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు పుష్పలత ముదిరాజ్, జేఏసీ జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ ముదిరాజ్, జేఏసీ సభ్యులు బోయిని నరేష్ ముదిరాజ్, రెడ్ల గణేష్ ముదిరాజ్, పిట్ల ఉదయ్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, ఇప్ప కనకయ్య ముదిరాజ్, మరియు తెలంగాణ ముదిరాజ్ సమాజ్ అధ్యక్షులు దారం యువరాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

